రవాణా, సమాచార సాధనాలు

- దేశ సమైక్యతకు, ఆర్థిక వ్యవస్థకు రవాణా, సమాచార వ్యవస్థలు 'జీవనాడులు'. దేశ అభివృద్ధికి అత్యుత్తమ రవాణా సాధనాలు అవసరం.
- భారత రైల్వేలు దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. విద్యుద్దీకరణ, గ్రేజ్ మార్పిడి అనే ప్రధాన సవాళ్లను భారతీయ రైల్వేలు ఎదుర్కొంటున్నాయి. సుదూర ప్రాంతాలకు ప్రయాణీకులను, సరుకులను రవాణా చేయడానికి చౌకైన రవాణా సాధనంగా రైల్వేలు గుర్తించబడ్డాయి.
- సరిహద్దు రహదారుల అభివృద్ధి సంస్థ ఎత్తైన ప్రాంతాల్లో ప్రపంచంలోని అతి పొడవైన రోడ్డును నిర్మించింది. ఈ రోడ్డు హిమాచల్ ప్రదేశ్‌లోని 'మనాలి' నుంచి జమ్ము, కాశ్మీర్‌లోని 'లేహ్' వరకు ఉంది. అత్యంత ఎక్కువగా రోడ్లు మహారాష్ట్రలో ఉన్నాయి. 7వ నెంబరు జాతీయ రహదారి పొడవైనది.
- వాయు రవాణా వ్యయంతో కూడినదైనా వేగవంతమైనది. దేశంలో గంగా, బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థలు, అంతస్థలీయ జల రవాణాకు ముఖ్యమైన మార్గాలు.
- వినియోగదారులకు వినూత్నమూ, విలువైన సేవలను అందించేందుకు తపాలా శాఖ ఆరు మెట్రో పాలిటన్ నగరాలను కలుపుతూ ''మెట్రో ఛానల్ సర్వీసు'', న్యూఢిల్లీని అన్ని రాష్ట్ర రాజధానులతో కలుపుతూ ''రాజధాని ఛానల్'', పిన్‌కోడ్ వేసిన వ్యాపార సంబంధమైన ఉత్తరాల కోసం ప్రత్యేకంగా ''బిజినెస్ ఛానెల్'', స్థానిక ఉత్తరాల బట్వాడాకు ''గ్రీన్ ఛానల్'', మనీయార్డర్లను వేగవంతంగా చేర్చడానికి ''ఉపగ్రహ ఛానల్''ను ప్రవేశపెట్టింది.
- దేశంలో తంతి తపాల, టెలిఫోన్, వైర్‌లెస్, ఫాక్స్, ఎలక్ట్రానిక్ మెయిల్ అతిముఖ్యమైన ప్రసార సాధనాలు.

IAAI: International Airport Authority of India

భావనలు:

- **బ్రాడ్ గేజ్:** రైలు పట్టాల మధ్య వెడల్పు 1.69 మీటర్లు
- **మీటరు గేజ్:** రైలు పట్టాల మధ్య వెడల్పు 1.00 మీటర్లు
- **నేరో గేజ్:** రైలు పట్టాల మధ్య వెడల్పు 0.77 మీటర్లు
- **జాతీయ రహదారులు:** ఈ రహదారులు దేశమంతటా వ్యాపించి రాష్ట్ర రాజధానులు, జాతీయ ప్రాముఖ్యత ఉన్న ప్రధాన ఓడరేవులు, పట్టణాలు, నగరాలని కలుపుతున్నాయి. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.
- **రాష్ట్ర రహదారులు:** ఇవి రాష్ట్రాల్లోని ప్రతీ పట్టణాన్ని ఆ రాష్ట్ర రాజధానితోనూ, జాతీయ

రహదార్లతోనూ, పొరుగు రాష్ట్రాల రాజధాని నగరాలతోనూ, ఇతర ముఖ్య నగరాలతోనూ కలుపుతున్నాయి.

- **జిల్లా రహదారులు:** జిల్లా ప్రధాన నగరాలని జిల్లాలోని ఇతర పట్టణాలతోనూ, పెద్ద గ్రామాలతోను కలుపుతాయి.
- **గ్రామ రహదారులు:** వివిధ గ్రామాలని ఒకదానితో మరొకటి కలుపుతూ, సమీపంలోని జిల్లా రహదారులతో (లేదా) రాష్ట్ర రహదారులతో కలుస్తాయి.
- **రైల్వే మండలాలు:** పరిపాలనా సౌలభ్యం కోసం భారతీయ రైల్వేలను 15 మండలాలుగా విభజించారు.
- **అంతర్జాతీయ విమానాశ్రయాలు:** మన దేశంలో ఆరు అంతర్జాతీయ విమానాశ్రయాలున్నాయి.
  - ముంబాయి
  - కోల్‌కతా
  - ఢిల్లీ
  - చెన్నై
  - తిరువనంతపురం
  - హైదరాబాద్

1. రవాణా, ప్రసార సాధనాలు దేశ 'జీవనాడులు' అని పిలుస్తారు. ఎందువల్ల ?

(లేదా)

రోడ్డు – రవాణా వ్యవస్థ వల్ల కలిగే ప్రయోజనాలు ఏవి? (4 మార్కులు)

జ।। – అభివృద్ధి చెందిన రవాణా వ్యవస్థ వల్ల సాంస్కృతిక సమైక్యత, సాంఘిక, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.
- దేశ ప్రజల మధ్య పరస్పర సహకారం, సంస్కృతి అవగాహనకు రవాణా దోహదం చేస్తుంది.
- ఆహార ఉత్పత్తులని ఉత్పత్తి కేంద్రాల నుంచి వాణిజ్య కేంద్రాలకి, ఇతర వినియోగ గమ్యాలకు సమర్థవంతంగా పంపిణీ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధించడానికి రవాణా దోహదం చేస్తుంది.
- పారిశ్రామికీకరణకు సమర్థవంతమైన చౌకైన రవాణా వ్యవస్థ అవసరం. వివిధ ప్రదేశాల్లో లభించే అన్ని రకాల ముడి పదార్థాలను పారిశ్రామిక సంస్థలకు చేరవేయడానికి, తయారైన ఉత్పత్తులను వాణిజ్య కేంద్రాలకు పంపిణీ చేయడానికి రవాణా అత్యవసరం.
- సమర్థవంతమైన రవాణా వ్యవస్థ దేశీయ, విదేశీ వాణిజ్యాన్ని పెంపొందిస్తుంది.
- రవాణా సాధనాల వల్ల 'నగరీకరణ' వేగవంతం అవుతుంది.
- జాతీయ విపత్తులు ఏర్పడినప్పుడు రవాణా సాధనాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి.


- ప్రజల రాకపోకలకు, దేశ మనుగడకు రవాణా సాధనాలు అత్యవసరం.


1. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలని తెలపండి. (2 మార్కులు)

జ।। మన దేశంలో 06 అంతర్జాతీయ విమానాశ్రయాలున్నాయి.

- ముంబాయి
- కోల్‌కత్తా
- ఢిల్లీ
- చెన్నై
- తిరువనంతపురం
- హైదరాబాద్

భారతదేశ పటంలో 7వ నెం. జాతీయ రహదారిని, చెన్నై నుంచి కోల్‌కత్తా జాతీయ రహదారిని, ముంబాయి నుంచి విజయవాడ జాతీయ రహదాని గుర్తించండి.





భారత దేశము - రైలు మార్గములు

రైల్వే మండలాలు

రైల్వే మండలం	ప్రధాన పరిపాలనా నగరం
మధ్యరైల్వే మండలం	ముంబాయి (వి.టి.)
తూర్పురైల్వే మండలం	కోల్‌కత్తా
ఉత్తరరైల్వే మండలం	న్యూఢిల్లీ
ఈశాన్యరైల్వేమండలం	గోరక్‌పూర్
ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే	మాలిగావ్ (గౌహతి) (అస్సాం)
దక్షిణరైల్వేమండలం	చెన్నై
దక్షిణమధ్యరైల్వేమండలం	సికింద్రాబాద్
ఆగ్నేయ రైల్వే మండలం	కోల్‌కత్తా
పశ్చిమ రైల్వే మండలం	ముంబాయి (చర్చిగేట్)
కొత్తగా ఏర్పాటయిన రైల్వే మండలాలు	
ఉత్తర-మధ్యరైల్వేమండలం	అలహాబాద్ (ఉత్తరప్రదేశ్)
తూర్పు-మధ్యరైల్వే మండలం	హాజీపూర్ (బీహార్)
వాయువ్య రైల్వే మండలం	జైపూర్
తూర్పుకోస్తా రైల్వే మండలం	భువనేశ్వర్
నైరుతి రైల్వే మండలం	బెంగళూర్
పశ్చిమ మధ్యరైల్వే మండలం	జబల్‌పూర్(మధ్యప్రదేశ్)
ఆగ్నేయ మధ్య రైల్వే మండలం	బిలాస్‌పూర్ (చత్తీస్‌ఘర్)

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భారతదేశంలో పొడవైన జాతీయ రహదారి?

   ఎ) NH-8 బి) NH-7 సి) NH-5 డి) NH-6

2. 'బకింగ్ హోం' కాలువ ఏ రెండు రాష్ట్రాల మధ్య ఉంది?

   ఎ) ఆంధ్రప్రదేశ్ – ఒడిశా బి) మధ్యప్రదేశ్ – మహారాష్ట్ర

   సి) ఆంధ్రప్రదేశ్ – తమిళనాడు డి) కర్ణాటక – కేరళ

3. కోల్‌కతా ప్రధాన కేంద్రంగా ఉన్న రైల్వే మండలం?

   ఎ) దక్షిణ మధ్య రైల్వే బి) ఆగ్నేయ రైల్వే సి) పశ్చిమ రైల్వే డి) వాయువ్య రైల్వే

4. స్థానిక ఉత్తరాల బట్వాడా?

   ఎ) గ్రీన్ ఛానల్ బి) ఉపగ్రహ ఛానల్ సి) మెట్రో ఛానల్ డి) రాజధాని ఛానల్

5. కింది వాటిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ప్రాంతం?

   ఎ) బెంగళూర్ బి) భోపాల్ సి) శ్రీనగర్ డి) హైదరాబాద్

6. **దక్షిణ-రైల్వే మండల ప్రధాన పరిపాలనా నగరం?**

ఎ) ముంబాయి బి) చెన్నై సి) సికింద్రాబాద్ డి) న్యూఢిల్లీ

7. **ఈశాన్య రైల్వే మండల కేంద్రం?**

ఎ) కోల్‌కత్తా బి) భువనేశ్వర్ సి) గోరఖ్‌పూర్ డి) మాలెగావ్

8. **దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పరిపాలన నగరం?**

ఎ) సికింద్రాబాద్ బి) న్యూఢిల్లీ సి) కోల్‌కత్తా డి) భువనేశ్వర్

9. **రైలు మార్గాల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతం?**

ఎ) ఉత్తరప్రదేశ్ బి) మధ్యప్రదేశ్ సి) ఆంధ్రప్రదేశ్ డి) రాజస్థాన్

10. **రైల్వే మార్గాలు లేని రాష్ట్రం?**

ఎ) మధ్యప్రదేశ్ బి) బీహార్ సి) మేఘాలయ డి) హర్యానా

సమాధానాలు

1) బి 2) సి 3) బి 4) ఎ 5) డి 6) బి 7) సి 8) ఎ 9) ఎ 10) సి

ఖాళీలను పూరించండి

1. 'సరిహద్దు రహదారుల అభివృద్ధి సంస్థ' ఏర్పాటు చేసిన సంవత్సరం .....
2. 7వ నెంబరు జాతీయ రహదారి ..... నుంచి ..... వరకు ఉంది.
3. అంతర్జాతీయ విమాన సర్వీసులను నడిపేది .....
4. భారతీయ రైల్వేలు ..... రంగంలో ఉన్నాయి.
5. దక్షిణ మధ్య రైల్వే మండల ప్రధాన పరిపాలనా కేంద్రం .....
6. టెలికం సేవల రంగంలో ప్రైవేటు రంగాన్ని నియంత్రించేది .....
7. ఎత్తైన ప్రాంతంలో పొడవైన రోడ్డు మార్గం ..... నుంచి ..... వరకు ఉంది.
8. భారత రైల్వేలు ఎదుర్కొంటున్న సవాళ్లు ....., ...
9. దక్షిణ భారతదేశంలోని జల రవాణాకు ఉపయోగపడే కాలువ .....
10. దేశంలో మొట్టమొదటి రైల్వే మార్గం ..... నుంచి ..... వరకు నిర్మించారు.

సమాధానాలు

1) 1960 2) వారణాసి నుంచి కన్యాకుమారి 3) భారత అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ
4) ప్రభుత్వ రంగం 5) సికింద్రాబాద్ 6) భారత టెలికం రెగ్యులేటరీ సంస్థ
7) హిమాచల్ ప్రదేశ్‌లోని 'మనాలి' నుంచి జమ్ము కాశ్మీర్ లోని 'లేహ్'
8) విద్యుద్దీకరణ, గేజ్ మార్పిడి 9) బకింగ్‌హామ్ 10) థానే, ముంబాయి

జతపరచండి

	గ్రూప్ ఎ		గ్రూప్ బి
1.	దక్షిణ మధ్య రైల్వే	( )	ఎ. కోల్‌కత్తా
2.	వెనుక జలాలు	( )	బి. నౌకాయానం
3.	బకింగ్ హామ్	( )	సి. ఆంధ్రప్రదేశ్
4.	ఆగ్నేయ రైల్వేలు	( )	డి. సికింద్రాబాద్
4.	గ్రీన్ ఛానల్	( )	ఇ. చెన్నై
			ఎఫ్. ఉత్తరప్రదేశ్
			జి. కేరళ
			హెచ్. భారతీయ తపాలా శాఖ

సమాధానాలు

1) డి 2) జి 3) బి 4) ఎ 5) హెచ్

	గ్రూప్ ఎ		గ్రూప్ బి
1.	ఈశాన్య శాంటియర్ రైల్వే	( )	ఎ. ఇ-మెయిలు
2.	అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ	( )	బి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ
3.	అంతస్థలీయ జలమార్గం	( )	సి. సరిహద్దు రహదారుల అభివృద్ధి సంస్థ
4.	సమాచార సాధనాలు	( )	డి. లాగూన్లు
5.	భారత టెలికాం రెగ్యులేటరీ సంస్థ	( )	ఇ. బకింగ్‌హామ్ కాలువ
			ఎఫ్. భారతీయ రైల్వేలు
			జి. మాలిగావ్ (గౌహతి)

సమాధానాలు

1) జి 2) ఎఫ్ 3) ఇ 4) ఎ 5) బి